తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
30 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

## బతికే ఉన్నాను.. వేతనం ఇవ్వండి!

**కొత్తకొండ ప్రధాన అర్చకులు రాజయ్య దురదృష్ట కథ..**



**భీమదేవరపల్లి, ఆగస్టు 29(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం ఒక ప్రాచీనమైన ప్రముఖమైన దేవస్థానం. ఇక్కడ ప్రధాన పూజారిగా కాంచనపల్లి రాజయ్య సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సరికొత్త పరిణామాల వల్ల ఆయన జీవితం ఒక్కసారిగా కష్టసముద్రంలో మునిగిపోయింది. ఈ సంవత్సర ప్రారంభంలో (జనవరిలో) అదే దేవాలయంలో పనిచేస్తున్న మరో పూజారి నందనం సదయ్య ఆరోగ్య సమస్యలతో మరణించారు. ఈ విషయాన్ని ఆలయ అధికారులు, నియమానుసారం, హనుమకొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు తెలియజేశారు. కానీ ఆ సమాచారం నమోదు చేసే కంప్యూటర్ ఆపరేటర్ ఘోర తప్పిదం చేయడంతో వ్యంగ్యాస్పదమైన పరిస్థితి తలెత్తింది.

**అసలు సమస్య ఎక్కడ?**

ఆపరేటర్, సదయ్య మరణ వార్తను నమోదు చేసే సమయంలో, పొరపాటున రెండవ పూజారి అయిన కాంచనపల్లి రాజయ్య పేరు కూడా మరణించినవారు జాబితాలో నమోదు చేశాడు! దాంతో ప్రభుత్వ రికార్డులలో రాజయ్య చనిపోయిన వ్యక్తిగా మారిపోయారు. ఈ కారణంగా ఆయన పేరు మీదుగా జమయ్యే నెలవారీ వేతనం నిలిపివేయబడింది. మిగతా 7లో..

# 234 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు

- ప్రతి మహిళా మహిళా సంఘాల్లో చేరాలి
- ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 29(జనంసాక్షి) :** గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు, 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, వెంకటాపూర్ మండలం జవహర్ గ్రామంలోని మాడల్ పాఠశాలలో 4.5 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, దుంపెల్లగూడెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన, పస్రా గ్రామం లో 55 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, కాలువలను, పస్రా గ్రామం లో ఓల్డ్ బోర్డ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే మిగతా 7లో..

## సమన్వయంతో పనిచేసి నివేదికలు సమకూర్చాలి

- విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 29 (జనం సాక్షి) :** ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అకాల వర్షానికి జరిగిన నష్టాల నివేదికను సమకూర్చాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కడెం, ఖానాపూర్ ఉమ్మడి మండలాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన నిక్కచ్చిగా చెప్పారు. ప్రభుత్వం నిధులు వెచ్చించినప్పటికీ పనుల నిర్వహణలో జాప్యం ఏమిటని అధికారులపై ఘాటుగా స్పందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఇకపై ఇలాంటి నిర్లక్ష్య ధోరణి పనికిరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఖచ్చితత్వంతో పని చేయాలని అన్నారు. నిధులు కేటాయించిన దానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించకపోవడం పై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు సహకరించకపోయినట్లయితే బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆయన చెప్పారు. విద్యాశాఖలో పాఠశాలలకు అమ్మ ఒడి నిధులు కేటాయించామని ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్తు ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాల కోసమే కేటాయించామని ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. అలాగే అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులు ప్రత్యక్షంగా వరద ప్రాంతాలకు వెళ్లకపోయినా పరోక్షంగా నివేదికలు సమకూర్చుకొని వివరాలు చెప్పే విధంగా ఉండాలని అన్నారు. ప్రత్యేకంగా విద్యుత్తు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమన్వయంతో విద్యుత్తు అంతరాయానికి కారణాలను తెలుసుకుంటూ పునరుద్ధరణ కార్యక్రమాలు చేపడుతున్నారని ఇకపై ఇలాగే కొనసాగించాలని సూచించారు. కడెం, ఖానాపూర్ ఉమ్మడి మండలాలలో తెగిన రోడ్లు, మునిగిన పంటలు, కూలిన ఇల్లు తదితర నష్టాలపై పూర్తి నివేదిక వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కోసం నిధులు కేటాయించే విధంగా నివేదికలు ఉండాలని అన్నారు. ఇకపై అధికారులు ఎలాంటి నిర్లక్ష్య ధోరణి వహించినా ఉపేక్షించేది లేదని ప్రజలకు కష్టాలు రాకుండా చూసుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పనిచేస్తున్నారని ఇకపై అలాగే పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారుల పనితీరు పట్ల కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో కడెం, ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల అధికారులు, ఆత్మ చైర్మన్ తోట సత్యం, ఖానాపూర్, సత్తెనపల్లి పిఎసిఎస్ చైర్మన్ లు ఇప్ప సత్యనారాయణరెడ్డి, ఆమంద శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పగడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు29 (జనంసాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఆమె ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి బైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం మిగతా 7లో..

## ఎండి కోటర్స్‌లో ఘనంగా కుంకుమ పూజలు



**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):** సింగరేణి ఎండీ క్వాటర్స్‌లో ఘనంగా కుంకుమ పూజలు శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ ఆధ్వర్యంలో భూపాల పల్లి పట్టణంలోని సింగరేణి ఎండి క్యాటర్స్‌లో ఏర్పాటుచేసినా గణపతి మండపంలో శుక్రవారం నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజరీ వేద మంత్రలు ఉచ్చరించగా కాలనీలో నీ మహిళల అధిక సంఖ్యలో కుంకుమ పూజ నిర్వహిస్తూ మంగళ హారతులు ఇస్తూ నైవేద్యం సమర్పించారు , కొబ్బరికాయలు కొట్టారు . పూజారి వేదమంత్రాలు చదువుతూ కాలనీవాసులు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా వినాయక ప్రతిమ దాత దీపా వామన పటేల్ , కలశం దాత లావణ్య ఆంజనేయులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టి.ఎస్.జే.యూ రాష్ట్ర జాయింట్

### సెక్రటరీగా తడుక సుధాకర్



**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా సినియర్ జర్నలిస్ట్ తడుక సుధాకర్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి, సహకరించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌ల కు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్‌ల సమస్యల పై రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## గణపతి రూపంలో గణపేశ్వరుడు

- పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ



**గణపురం, ఆగస్టు 29 (జనంసాక్షి) :** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్ర వారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామివారిని గణపతి రూపంలో అలంకరిం చడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకం గా అలంకరించి వివిధరకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జర్నలిస్టుల పక్షాన పోరాడేది టీఎస్‌జేయూ



**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యూజేఐ)లో సభ్యత్వం తీసు కున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు సంఘంలో చేరగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వం అందజేశారు.సభ్యత్వం తీసుకున్న వారిలో సీనియర్ జర్నలిస్ట్ తడక సుధా కర్ గౌడ్,క్యాతం మహేందర్,రాచర్ల సుధాకర్,సోద కుమార స్వామి వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచేది టి.ఎస్.జే.యూ అని హక్కుల సాధనా కోసం జర్నలిస్ట్‌లు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**బచ్చన్నపేట ఆగస్టు 29 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగా దాసగాని సుమ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఎన్నిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు. సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్సు కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు సొంత భవనలు లేకపోవడంతో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలను కల్పించాలి వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి నియమించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలామైందన్నారు.బచ్చన్న పేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.విద్య రంగా సమస్యలు పరిష్కరించక పోతే విద్యార్థుల పక్షణ ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు యాకన్నా రాథోడ్, జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య.మండల నాయకులు మురళి కృష్ణ, అరవింద్,రాకేష్, సాగర్, అరవింద్, నివేదిక, పూజిత,ఆనంద్,అఖిల్,శ్రీధర్,సాయి,సతీష్ పాల్గొన్నారు.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న విగ్రహ దాత

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 29 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్ర హం వద్ద విగ్రహదాత పోతుల శ్రీధర్ రెడ్డి తండ్రి పోతుల ఉపేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ చైతన్య యూత్ ఆధ్వ ర్యంలో గ్రామంలో బస్ స్టాప్ దగ్గర గత 15 సంవత్సరా లుగా గణేష్ విగ్రహం పెట్టడం జరుగుతుంది అని,16వ సంవత్సరం ఈ సంవత్సరం గ్రామానికి చెందిన దాత పోతుల శ్రీధర్ రెడ్డి సొంతంగా15,116 రూపాయల తో గణేష్ విగ్రహం ఇప్పించడం జరిగిందని,అతను అమెరి కాలో బిజీగా ఉండడంవల్ల గణపతి దేవుని పూజ వారి తల్లిదండ్రులతో తొలిరోజు పూజచేయించడం జరిగింద ని తెలిపారు. మా గ్రామం నుంచి చాలామంది పెద్దలు గ్రామంలో ఉద్యోగాల రిత్యా వేరే ప్రాంతాల్లో ఉన్నప్పటి కీ ఉన్న ఊరును మర్చిపోకుండా మా చైతన్యయూత్ కు వారందరి సహాయ సహకారాలు ఇస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం గణేష్ దేవుని మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం కూడా జరిపిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో గణేష్ మండ పసభ్యులు మరబోయిన దశరథ,ముక్కెర యకరాజు, చెవుల రాకేష్,బూరు ప్రవీణ్,పులిగిల్ల రవీందర్ బాబు, బూరు శేఖర్, మారబోయిన యాకరాజు, రొయ్యల సంపత్, వెలకంటి మహేష్, వడ్లకొండ రమేష్, మరబో యిన రమేష్, గట్టు కిషోర్, బూర్ మధుకర్, బూర్ గణేష్, రంగు రమేష్,గట్టు అశోక్,చల్లోజు రామచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## డీడీలు కట్టిన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

- ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్



**బెల్లంపల్లి, ఆగష్టు 29, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో ఇళ్ల పట్టాల కోసం డీడీలు కట్టిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఎంసీపిఐయూ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బెల్లంపల్లిలో 1987లో మున్సిపాలిటీ ఆవిర్భవిస్తే, 38 సంవత్సరాలు కావస్తున్నా, ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, బెల్లంపల్లి పరిస్థితి మాత్రం మారడం లేదన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకున్న కూడా ఇండ్లకు విలువ లేకుండా పోయిందన్నారు. బ్యాంకులకు వెళ్లి లోన్ తీసుకుందామంటే నయా పైసా కూడా ఇవ్వమని తెగేసి చెప్పే పరిస్థితి ఏర్పడిందన్నారు. బెల్లంపల్లి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చాలా మంది లబ్ధిదారులు బ్యాంకులలో డీడిల పేరుతో కొన్ని లక్షల రూపాయలు కట్టి ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి స్పందించి బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇప్పించి ఇండ్లకు యాజమాన్యపు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట, ఆగస్టు 29 (జనం సాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన తమ తోటి స్నేహితుడు ఓనపాకల రాజు తల్లి ఓనపాకల లక్ష్మి అనారోగ్య కారణాల వలన మృతి చెందగా తమ తోటి స్నేహితులు 20,000/- రూపాయలను ఖర్చుల నిమి త్తం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంద గట్ల సంతోష్, మార్త సుమన్, బాసని రవి, పోలబోయిన రాజేందర్, మాదా రపు సూర్యప్రకాష్, అంకుశావళి, మామిడి మిథున్, కందగట్ల మహేష్, ఏమిశెట్టి సురేందర్, పరకాల దేవేందర్, బాసని భాస్కర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**శాయంపేట, ఆగస్టు 29 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పురాజు తల్లి సమ్మక్క ఇటీవల కాలంలో మరణించగా వారి యొక్క కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు, జన్నే మొగిలి మరియు రాయరాకుల మొగిలి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్, మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బిజెపి నాయకులు అనుమండ్ల రమేష్, మోరే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట అంగడి చేస్తే ఊరుకోం

• సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక

**బెల్లంపల్లి, ఆగష్టు 29, (జనంసాక్షి):** అభివృద్ధి పేరిట బెల్లంపల్లి పట్టణాన్ని అంగడి చేస్తే చూస్తు ఊరుకోబోమని సింగరేణి కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎస్జికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో 100 ఫీట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కాని అదే అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు ఉపాధిని దూరం చేస్తే ఊరుకోమన్నారు. గతంలోనూ రోడ్డు వెడల్పులో చిరు వ్యాపారులు ఉపాధికి దూరమయ్యారని అన్నారు. అప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఇప్పుడు కూడా అభివృద్ధి పేరిట చిరు వ్యాపారుల పొట్ట కొట్టడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రోడ్డు వెడల్పులో చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని అన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేసి పేద చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం కాదని, వారి జీవన ప్రమాణాలు చెంచడం, ఉపాధి చూపించడం, ఎన్నో వనరులు ఉన్న బెల్లంపల్లి నియోజకవర్గాన్ని




పారిశ్రామికంగా అభివృద్ధి చేసి పేదలకు కొనుగోలు శక్తిని పెంచేలా చూడటం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల వ్యాపారాలే కాకుండా పట్టణం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈసమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు మణిరామ్ సింగ్, చాంద్ పాషా, అంబాలా మహేందర్, గోగర్ల శంకర్, దుగుట తిరుపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మెటీరియల్ బహూకరించిన దాతలు



**పాలకుర్తి, ఆగస్టు 29 (జనంసాక్షి):** మండలంలోని ధర్దేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన జలగం కృష్ణ పాఠశాలకు పదిహేను వేల రూపాయల విలువగల బ్రాస్ బ్యాండ్, మరియు చెత్త కుండీలను బహుకరించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలకు ఉపాధ్యా యురాలు రజిత రెండు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువగల టై, బెల్ట్ మరియు ఐడి కార్డులను బహుకరి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వెంకటేశం మాట్లాడు తూ ఎంతో ఉదారత్వంతో, సేవ భావంతో, పాఠశాల విద్యా ర్థులకు టై, బెల్ట్ మరియు ఐడి కార్డులు బహుకరించిన రజిత మేడమ్. పాఠశాలకు బ్రాస్ బ్యాండ్, చెత్త కుండీలను బహుకరించిన జలగం కృష్ణ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్. ఉపాధ్యాయులు శ్రీనివాస్. పాపయ్య, ఝాన్సీ, సోమ మల్లయ్య, నాగజ్యోతి, క్రిస్టోఫర్, సుజాత. పాల్గొన్నారు.

### ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ,

# నిబద్ధతతో విధులు నిర్వహించాలి



**భూపాలపల్లి, ఆగస్టు 29(జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నేరాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఎస్పీ పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు, విచారణలో ఉన్న కేసుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేసి కోర్టులకు పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. ప్రజల విశ్వాసం పొందే విధంగా ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. మహిళల భద్రత, పిల్లల రక్షణ, అక్రమ రవాణా, మద్యనిషేధం ఉల్లంఘన, సైబర్ నేరాలు, గూండా కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాలు జరగకుండా ముందుగానే నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయడం, ఇంటెలిజెన్స్ సేకరణ పెంచడం, కొత్తగా వెలుగులోకి వస్తున్న నేర ధోరణులను క్షుణ్ణంగా గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి పట్టణంలో అక్రమ నిర్మాణం

**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):** భూపాలపల్లి లో అక్రమ నిర్మాణాల పైన హైకోర్టు ఆశ్రయించిన టిడిపి పార్టీ జిల్లా నాయకులు ఎస్ పీ కే సాగర్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భూపాలపల్లి సింగరేణి పరివాహక ప్రాంతం భూగర్భ జనులు ఓపెన్ కాస్ట్ గనులు ఉండడం వలన బొగ్గు వెలికితీత సమయంలో భూమి పంపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దాని వలన బిల్డింగ్ పర్మిషన్లు తీసుకునే సమయంలో ఇక్కడ సెల్లార్ కి పర్మిషన్స్ ఇవ్వరు అదేవిధంగా జి ప్లస్ టు వరకే పర్మిషన్లు ఇస్తారు ఈ నిబంధనలు అతిక్రమించి పట్టణంలో ఒక కట్టడం జరిగిందని గత సంవత్సరం భూపాలపల్లి మున్సిపాలిటీలో ఫిర్యాదు చేశారు. చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు ఫైన్ విధించారు. దీనిపై ఎస్ పీ కే సాగర్ హైకోర్టును ఆశ్రయించి కట్టడం పైన చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రభుత్వాలకు మున్సిపల్ కమిషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు అయినప్పటికీ దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరి విద్యార్థులకు ఇరవై ఐదు వేల విద్యా సామగ్రిని అందించిన కృష్ణంరాజు

**ఖానాపూర్ రూరల్ 29 ఆగష్టు (జనంసాక్షి):** ఖానాపూర్ మండలం లోని దేవుని గూడెం, కొలమ్ గూడ ప్రాథమిక పాఠశాలలోని గిరిజన పేద విద్యార్థులకు ఒకే ఆర్ ఫౌండేషన్ ఒకే ఆర్ ఎడ్యుకేషనల్ వెల్ఫేయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇరవై ఐదు వేల రూపాయల గల విద్యాసామాగ్రి బ్యాగులు,నోట్ బుక్స్,పెన్నులు,ఇతరితర స్టేషనరీ సమాగ్రిని గిరి విద్యార్థులకు ఒకే ఆర్ ఫౌండర్ ఒడ్డె పల్లి కృష్ణం రాజు అందించారు.విద్యార్థుల చదువులో ఉత స్సహాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ప్రోత్సాహించాలనే లక్ష్యం తో ఒకే ఆర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చెప్పట్టడం జరిగిందని కృష్ణంరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఒకే ఆర్ మిత్రబృందం, పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీసు ప్రారంభం



**చెన్నారావుపేట, ఆగస్టు 29(జనంసాక్షి):** నూతన బస్సు సర్వీసును నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ లు ప్రారంభించారు. శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ సహకారంతో మండలంలోని లింగగిరి సూరిపల్లి ఎక్స్ రోడ్ వద్ద నూతన బస్సు సర్వీసును ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభి వృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా నిలబడిందన్నారు. ఆడ బిడ్డలు ఆత్మ గౌరవంతో ఉండాలని వారికి సముచిత స్థానం కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమం లో నెక్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, చెన్నారావుపేట మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, తప్పెట రమేష్, నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాటి శ్రీను, తిరుమల్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షులు ఈర్య, చెన్నారావుపేట మండల ప్రచార కార్యదర్శి మాదరపు చరణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బద్రు, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, లింగగిరి గ్రామ అధ్యక్షులు అధ్యక్షుడు చిందం కుమార్, నాయకులు బొంత శ్రీను, మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, గణేష్ నాయకులు చీకటి రాజు, మంద సోమయ్య, ఓరుగంటి ప్రభాకర్ రావు మాజీ ఎంపీటీసీ వెంకన్న, అబూరు సుధాకర్, కూరపాటి సదయ్య, పసునూరి ప్రణయ్, మల్లం రమేష్, అంబాల కుమార్, పాల్గొన్నారు.

# రైతులు సూచనలు పాటించాలి

• ఉద్యాన అధికారి స్పందన



**ఖానాపూర్ ఆగస్టు 29 (జనంసాక్షి):** వాతావరణానికి అనుకూలంగా అధికారులు ఇచ్చిన సూచనలను రైతులు పాటించాలని ఉద్యాన అధికారి ఎం.స్పందన అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లపాడు, దిలావర్పూర్, ఖానాపూర్ గ్రామాలలో పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కూరగాయలు, ఆయిల్ ఫామ్, పసుపు పంటల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించవలసిన అంశాలను ఆమె వివరించారు. అలాగే అధికారులు సూచించిన మేరకు జాగ్రత్తలు పాటించి అధికదిగుబడి సాధించాలని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**చిట్యాల ఆగస్టు 29 (జనంసాక్షి):** ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఆంధ్ర ప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి ,హెూంగార్డు దేవేందర్ తండ్రి బుర్ర రాజయ్య కుటుంబాన్ని అదేవిధంగా నైన్పాక గ్రామానికి చెందిన కట్టె కోల లక్ష్మి , గొడుగు అయిలు మల్లక్క, రాయరాకుల సమ్మక్క, ఒడితల గ్రామవాసి రాసూరి ప్రమీల కుటుంబాలను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన పంచాయతీ కార్యదర్శి బైక్



**బెల్లంపల్లి, ఆగష్టు 29, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం ఇందిరమ్మ కాలనీ, పాలిటెక్నిక్ కాలేజీ రోడ్ వద్ద నెన్నెల మండలం గుండ్ల సోమారం పంచాయతీ కార్యదర్శి మద్దివేణి రంజిత్ కు చెందిన బైక్ చోరికి గురైంది. రంజిత్ రోజువారీ లాగే విధులకు వెళ్లి వచ్చి గురువారం ఇంటిముందు టీఎస్ 19డీ 1108 నంబర్ గల బైక్ పార్క్ చేశాడు. ఉదయం లేచి చూసేసరికి ఇంటిముందు బైక్ కనబడలేదు. చుట్టుప క్కల గాలించినా ఫలితం లేకుండా పోయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బైక్ చోరీ చేసినట్లు బాధిత పంచాయతీ కార్యదర్శి రంజిత్ తెలిపాడు. చిత్రంలో చూపించిన బైక్ ఎవరికైనా కనబడితే 9885277305, 7989276471 నంబర్లకు కాల్ సమాచారం అందించాలని కోరాడు.

## సర్దార్ సర్వాయి పాపన్న సేవా అవార్డు అందుకున్న బూరుగు రవి గౌడ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 29 ( జనం సాక్షి ) :**హైదరాబాదులోని సుందరయ్య విశ్వ విద్యాలయంలో జరిగిన సదస్సులో స్టేషన్ ఘన్పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కవి,గాయకుడు, రాష్ట్ర కళాకారుడు బూరుగు రవి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేవా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ, వివిధ గౌడ సంఘాల బహుజన సంఘాలఆధ్వర్యంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జక్కే వీరస్వామి, తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమి తి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ తెలం గాణ గౌడ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రఅధ్యక్షుడు ఐడి వెంకన్న,గౌడ సంఘాల జాతీయ అధ్యక్షుడు జై హిందు ఆధ్వర్యంలో బూరుగు రవి గౌడ్ కు సర్దార్ సర్వాయి పాపన్న సేవ అవార్డు బహుకరణ చేసి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా బూరుగు రవి గౌడ్ మాట్లాడు తూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అవార్డు అందజేసిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జక్కే వీరస్వామి,తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ తెలంగా ణ గౌడ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రఅధ్యక్షుడు ఐడి వెంకన్న,గౌడసంఘాల జాతీయ అధ్యక్షుడు జై హిందు, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, ఆగస్టు 29 (జనం సాక్షి):**మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎక్కటి సంజీవరెడ్డి అనారోగ్యంతో ఉండా గా శుక్రవారం విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కీ.శే మొగిలి కోమల గారు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం కర్కపల్లి గ్రామానికి చెందిన కీ.శే తాంపు నరసింగం గుండెపోటుతో మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు,పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,ఐలోని రామచంద్ర రెడ్డి,నాయకులు రవీందర్ రెడ్డి, కేటీఆర్ సేనా జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, కొమురయ్య, శ్రీనివాస్, యాకయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు .

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ కేతిడి



**చెన్నారావుపేట, ఆగస్టు 29 (జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని కాంగ్రె స్ నర్సంపేట నియో జకవర్గ నాయకులు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి పరామర్శిం చారు. మండలంలోని జల్లి గ్రామా నికి చెందిన నాంపెల్లి చిన్న నర్సయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మారి బిక్షం, జరుపుల ప్రవీణ్, మెండె విజేందర్, అంబాల రంజిత్ కూమార్, శివ, మహేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య సన్నిధిలో ఘనంగా కుంకుమార్చన

**పాలకుర్తి, ఆగస్టు 29 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత దశాబ్దంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక శోభను సమకూరుస్తున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో 100 మంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో, మంగళ హారతులతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వైట్ల పుండరీకుడు. కమిటీ సభ్యులు చిలుక మారి సోమేశ్వర్. తమ్మి రాంబాబు, పొన్నాల శోభన్ బాబు, చిలుక మారి వరప్రసాద్, తాళ్లపల్లి రత్నాకర్. మాదంశెట్టి భాస్కర్, దేవసాని కృపాకర్. సత్తిబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఆనారం షరీఫ్ దర్గాలో భక్తుల దగ్గర అక్రమంగా వసళ్ళ దందా



**పర్వతగిరి ఆగస్టు 29: (జనం సాక్షి)**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ లో అత్యంత ప్రసిద్ధి గాంచిన యాకుబ్ శవాలి దర్గాలో దర్గా స్టాఫ్ సిబంది దర్గాకు వచ్చే భక్తుల దగ్గర అక్రమంగా అరాచకంగా దౌర్జన్యంగా సి సీ కెమెరాలు పని చేస్తున్నా కూడా వాటిని అఫ్ లో పెట్టి దర్గా ఇనిస్పెక్టర్ మరియు సూపరిండెంట్ కి తెలిసే దర్గా స్టాఫ్ భక్తుల దగ్గర దోపిడీకి పాల్పడుతున్నారు ఎలాంటి కాంట్రాక్ట్ లేకున్నా కూడా చిట్టీలు పెట్టి యాట కందూరు టికెట్ 300 లు లోపల మొక్కు చదివిచే దగ్గర 1000 రూపాయలు తీసుకుంటున్నారు కోడి కందూరు టికెట్ కు 100 రూపాయల లోపల 200 రూపాయలు తీసుకుంటున్నారు తల నీలాల టికెట్ 50 రూపాయలు వాహన పూజల టికెట్లు 2 విల్లర్ పూజ టికెట్ 100 రూపాయలు 4 విల్లర్ టికెట్ 400 నుండి 500 వందలు తీసుకుంటున్నారు యాట కందూరు చేసి తలకాయ పొట్ట దర్గాకు పట్టుకొచ్చి అప్పాజెపి వారివి వారికీ కావాలి అంటే 1600 వందలు తీసుకుంటున్నారు అస్సలు తలకాయ పొట్ట రేటు వాక్ఫ్ బోర్డు కు కట్టిచేవి 700 మాత్రమే కానీ దర్గా స్టాఫ్ వారు వారి స్వార్థం కోసం అధికామొత్తం లో ఇంకా 900 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారు 100 తలకాయ పొట్టలకు వారికీ వచ్చే లాభం 90000 వేళ రూపాయలు ఆ అక్రమం గా వసూలు చేసిన డబ్బులు దర్గా ఇనిస్పెక్టర్ మరియు దర్గా స్టాఫ్ వారు పంచుకుంటారు దర్గా స్టాఫ్ వారు 26 మంది ఉన్నారు కొంత మంది పని చేస్తున్నారు కొంతమంది చెయ్యట్లేదు వారు చేయకున్నా వారికీ సాలరీ పడుతుంది వారికీ డ్రెస్ కోడ్ ఉండదు బ్యార్జీలు ఉండవు భక్తుల దగ్గర అక్రమంగా వసూలు చేసిన డబ్బులు పంచుకునే సమయం లో ఒకరిని ఒకరు కొట్టుకుంటున్నారు అందుకని ఇంతమంది స్టాఫ్ అవసరం లేదు 15 మంది చాలు మిగతా వారిని వేరే జిల్లాకు ట్రాన్ఫర్ చేయండి 4 నెలలు దర్గా స్టాఫ్ హమాలీ దర్గా నడిపిచారు జులై నెల 22 వ తారీకున హుండీలు విప్పారు ఆ విప్పే సమయం లో వాక్ఫ్ బోర్డు వారు దర్గా ఇనిస్పెక్టర్ దర్గా సూపరిండెంట్ మరియు మండల ఎమ్మార్వో ఎంపీడీవో మండల పిఎస్ ఎస్సై జిల్లా చేర్మెన్ డి ఎం వ. డి ర్ ఓ. వీరి అందరి సమక్షం లో హుండీలు విప్పాలి కానీ విరెవరు లేకుండానే కేవలం వాక్ఫ బోర్డు వారు ఇనిస్పెక్టర్ మండల ఆర్ ఐ ఇద్దరు కానిస్టేబుల్స్ వారి సమక్షంలో లోనే హుండీలు విప్పారు 4 నెలలో 1 కోటి రూపాయలు రావాల్సిన ఆదాయం కేవలం 10 లక్షలు మాత్రమే చూపించారు మిగతా డబ్బులు అన్ని దర్గా స్టాఫ్ మరియు దర్గా ఇనిస్పెక్టర్ భక్తులు హుండీలలో వేసే డబ్బులు వారి చేతులతో తీసుకొని వారి జేబులు నింపుకున్నారు మిగతావి ఇనిస్పెక్టర్ కి ఇచ్చి వారి అక్రమాలకు ఎవరు ఐనా అడ్డు చెబితే వారి నోరు ముయించడానికి ఈ ఉరి వాళ్లకు బయటివారి కమిషండ్లు ఇచ్చేసరికి దర్గా హుండీ ఆదాయం తక్కువగా వచ్చినది డబ్బులు లేకించే సమయం లో చోరీ జరిగింది అని ఆరోపణ వచ్చినది ఇట్టి విషయం పై అధికారులు వెంటనే స్పందించి ఆ రోజు హుండీలో డబ్బులు లెక్కించేటపుడు పెట్టిన వీడియో మరియు సి సి టివి ఫూటేజ్ బయటికి తీయాలి ఆ చోరీ జరగడానికి బాద్యులు ఎవరు ఐనా ఎంత మంది ఉన్న వారిని విచారణ జరిపి వారిని విధుల నుండి తొలగించి వారికీ శిక్ష పడేలా చేయాలి అని అన్నారం గ్రామస్తులు భక్తులు అబర్ల రాజ్ కుమార్ అన్నారం ఎస్ స్సి సెల్ గ్రామ అధ్యక్షులు అంటున్నారు

## సింగరేణిలో 26వ క్రీడా వార్షికోత్సవాలు



**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):**భూపాలపల్లి ఏరియా సింగరేణిలో 26వ వార్షిక క్రీడ పోటీలను ప్రారంభించిన ఏరియా జీఎం . భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి , క్రీడా దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ గారి చిత్రపటానికి పూలమాలవేసి, 26వ వార్షిక క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం గా జరుపు కుంటున్నామని, ఆయన త్యాగం, నైపుణ్యం దేశ క్రీడా చరిత్రలో అమూల్య స్మరణగా నిలుస్తుంది. క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం. సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి దేశ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, అదేవిధంగా సింగరేణి సంస్థ ను మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చెయ్యాలని యువ క్రీడాకారులకు, ఉద్యోగులకు జీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం. ఎస్. కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్సనల్ ఆఫీసర్ పి.శ్రావణ్ కుమార్, సీఎంఓఐ అధ్యక్షులు నజీర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి ఉప అధ్యక్షులు బి మధుకర్ రెడ్డి. స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, జనరల్ కెప్టెన్ మెడ.మల్లేశ్, జిమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి,స్విమింగ్ కోచ్,పాక శ్రీనివాస్, వివిధ క్రీడాల కెప్టెన్ లు తదితర క్రీడాకారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



**చిట్యాల ఆగస్టు 29 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని జెడ్పి ఎస్ఎస్, మోడల్ స్కూల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఈ సందర్భంగా వారు హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో మేజర్ ధ్యాన్చంద్ జయంతిని క్రీడా దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు .హాకీ క్రీడలో మూడుసార్లు ఒలంపిక్స్ లో స్వర్ణ పతకం రావడానికి జట్టులో కీలక పాత్ర పోషించారు. ధ్యాన్ చెందును హాకీ మాంత్రికుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, బుర్ర విజయలక్ష్మి, మౌనిక, బుజ్జమ్మ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు




**చెన్నారావుపేట, ఆగస్టు 29 (జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు మండల స్థాయి కళా ఉత్సవం పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు చిత్రలేఖనం, మూకాభినయం, జానపద నృత్యం, వాద్యకళలు, గానం, స్కిట్, 2డి, 3డి పెయింటింగ్ తదితర విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచారు చెన్నారావుపేట మండల స్థాయి కళా ఉత్సవ పోటీలకు టీజీ ఎంఎస్ అమీనాబాద్ ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షత వహించారు.కళా ఉత్సవాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి%-%సంప్రదాయాలను కాపాడటానికి దోహదపడతాయని పేర్కొన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను చూపాలని కోరారు.
ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. చెన్నారావుపేట మండల స్థాయి కళా ఉత్సవం పోటీలలో విజేతలు వీరే.
మూకాభినయం: డి. తిరుపతి టీజీ ఎంఎస్ అమీనాబాద్,
డప్పు వాయిద్యం: ఎం అంజి జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి,
షార్ట్ ప్లే స్కిట్: తేజస్వి గ్రూప్ కేజీబీవీ చెన్నారావుపేట,
కథలు చెప్పడం: సన టీజీ ఎంఎస్ అమీనాబాద్,
బృంద గానం: సుప్రజ గ్రూప్ టిజి ఎం ఎస్ అమీనాబాద్,
సోలో సాంగ్: అశ్విని టీజీఎమ్ఎస్ అమీనాబాద్,
క్లాసికల్ డాన్స్: కళ్లెపు హరిప్రియ జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి,
బృంద నృత్యం: వైష్ణవి గ్రూప్ కేజీబీవీ చెన్నారావుపేట,
3డి పెయింటింగ్: ఎం. అఖిల టీజీ ఎంఎస్ అమీనాబాద్,
2డి పెయింటింగ్: ఎండి.అయేషా టీజీ ఎంఎస్ అమీనాబాద్,
మండల స్థాయి విజేతలందరూ జిల్లా స్థాయిలో జరిగే కళా ఉత్సవం పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎంఈఓ సరళ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా నల్లతీగల యాకయ్య , లెంకాలపల్లి మొగిలి, తేజస్వినిలు వ్యవహరించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ కన్వీనర్, ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, పిన్నింటి బాలాజీ రావు, రాజు, రాము, వ్యాఖ్యాత సిలువేరు మహేందర్, పాల్గొన్నారు.

## సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను ఓపెన్ చేసిన మండల అధ్యక్షుడు



**పర్వతగిరి ఆగస్టు 29: (జనం సాక్షి)**పర్వతగిరి మండలంలోని ఏపీ తండ గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. ఏపీ తండ గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని మన శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు దిష్టి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి 17 కరెంటు పోల్లు తో పాటు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించినదుకు కేఆర్ నాగరాజు కి మండల కాంగ్రెస్ పార్టీ తరపున, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కేఆర్ నాగరాజు నాయకత్వంలో తండలకు మౌలిక సదుపాయాలు, కరెంటు విద్యుత్ దీపాలు, సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీరు, మారుమూల తండలు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించే విధంగా మా నాయకుడు కె నాగరాజు పని చేస్తున్నాడని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ, వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## సింగరేణి సాధించిన లాభాల వాటా 35 శాతం ప్రకటించాలి

## టీబీజీకేస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య



**భూపాలపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):**సింగరేణి లో సాధించిన లాభాల వాటా , సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏరియా జీఎం కి వినతిపత్రం అందజేత భూపాలపల్లి ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా జీఎంను మర్యాదపూర్వకం కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల వాటాలు ప్రకటించాలని, అదేవిధంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు, కార్మిక సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పట్టించుకోవడంలేదని అన్నారు. సింగరేణి కార్మికులకు 35 శాతం లాభాల వాట ప్రకటించాలని అదేవిధంగా మెడికల్ ఇన్వలిడ్ కు అప్లై చేసుకున్న వారిని అందరిని అన్ఫిట్ చేయాలని కోరారు. కార్మికుల ఆదాయ పన్ను రద్దు చేయాలని పలు అంశాలతో కూడిన వినితి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ సెంట్రల్ కమిటీ నాయకులు రత్నం అవినాష్ , దేవరకొండ మధు , మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ చీకటి వంశీ, కేటీకే 1 పిట్ మల్లారెడ్డి , బ్రాంచ్ కార్యదర్శి బాసన పెల్లి కుమారస్వామి, కేటీకే 6 పిట్ సెక్రటరీ సురేష్ , రవి ,యాదగిరి, సాంబయ్య , ప్రవీన్ , రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈరల్ల శ్రీనివాస్ గుర్తుగా స్టీల్ ప్లేట్ల పంపిణీ




**భీమదేవరపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి)**స్నేహం అంటే కేవలం కలసి చదివిన రోజుల జ్ఞాపకాలు మాత్రమే కాదు, అవసర సమయాల్లో ఒకరికి ఒకరం అండగా నిలబడటమేనని భీమదేవరపల్లి మండలంలో ఉదాహరణగా నిలిచింది.ముల్కనూర్ గ్రామానికి చెందిన ఈరల్ల శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందగా, చిన్ననాటి నుండి కలసి చదువుకున్న అతని స్నేహితులు బాధతో ముంచెమట్టయ్యారు. స్నేహితుని జ్ఞాపకార్థం ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని సంకల్పించి,ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఉపయోగించే విధంగా నాణ్యమైన ప్లేట్లను అందించి, పాఠశాల పిల్లల భవిష్యత్తులో ఒక చిన్న సహాయం అయినా అందిందనే సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మా మిత్రుడు శ్రీనివాస్ మా మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఆయన జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచుకుంటూ,ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం.స్నేహం అంటే మాటల్లో కాదు,మన పనుల్లో చూపించుకోవడమే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాలి ప్రమోద్ రెడ్డి, జక్కుల అజయ్, జక్కుల రాజు, భూపతి శ్రీకాంత్, జక్కుల అనిల్, దొంతర బోయిన శ్రీనాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు స్నేహితుల ఈ ఆత్మీయతను అభినందిస్తూ నిజమైన స్నేహం అనేది ఇలాంటిదే. అవసర సమయంలో స్నేహితుడు లేని బాధను తట్టుకుంటూనే, అతని కుటుంబానికి అండగా నిలబడటం నిజంగా ప్రశంసనీయమైన విషయం అని పేర్కొన్నారు.

# మహిళ మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్




**మహ బూబాబాద్ బ్యూరో , ఆగస్టు 28(జనం సాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి మహి ళా మృతికి కారణమైన వ్యక్తి నీ అరెస్ట్ చేసిన మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలో గత శనివారం రోజున బయ్యారం మండలం పెంకు తండాకు చెందిన దరావత్ రమేష్ అనే వ్యక్తి తనకు వ్యక్తిగతంగా పరిచయం ఉన్న మహబూబాబాద్ సి పి ఐ కాలనీకి చెందిన మహిళను టూ వీలర్ పై ఎక్కించుకొని మహబూబాబాద్ నుండి కురవికి తీసుకెళ్తుండగా స్థానిక సాలార్ తండ సమీపంలో వారి ఇరువురికి వాగ్వాదం పెరగడంవల్ల, తాను నడుపుతున్న బండిని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల, వెనుక కూర్చున్న మహిళ బండిపై నుండి క్రిందపడగా ఆ మహిళకు తీవ్రగాయాలు అవడంతో వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఏం జి ఏం హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించిందని, మహిళా మృతికి కారణమైన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనదని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఘనంగా ధ్యాన్ చంద్ 120వ,జయంతి వేడుకలు



**గూడూరు,ఆగస్టు29(జనంసాక్షి):**హాకీ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే,దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు ద్యాన్ చంద్ అని మండల విద్యాశాఖధికారి జె. రవికుమార్ అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో ద్యాన్ చంద్ జయంతినీ పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాఠశాల నుండి ప్రారంభమైన ర్యాలీ ఎంపీడీఓ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అతని 120వ,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ద్యాన్ చంద్ భారత హాకీ చరిత్రలో అత్యంత గొప్ప క్రీడాకారులలో ఒకరని,క్రీడల విలువలు క్రమశిక్షణ,పట్టుదల క్రీడా స్ఫూర్తిపై అవగాహన పెంచు కోవడమేనని,హాకీ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని దేశం గర్వించదగ్గ క్రీడాకారుడని కొనియాడారు.గత సంవత్సరం జాతీయ,రాష్ట్ర,స్థాయిలో రాణించిన క్రీడాకారులను అతిథులచే విద్యార్థిని, విద్యార్థులను, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ సత్యనారాయణ,ఎస్ఐ గిరిధర్ రెడ్డి,మండల ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పాపయ్య,పిడి లు ఎస్. వెంకన్న,పి.వెంకటేశ్వరరావు,జి.లక్ష్మి,జి.వెంకటేశ్వర్లు, పుష్పనీలా,బిక్షపతి,పిఈటి ఎం.ప్రవీణ్, ఈసాల లక్ష్మయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దారి మళ్లింపుతో ట్రాఫిక్ కష్టాలు

**ఖానాపూర్ ఆగస్టు 29 (జనం సాక్షి)**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నాగపూర్ హైదరాబాద్ హైవే 44 పై వాహనాల రాకపోలు నిషేధించి ఖానాపూర్ మీదుగా మళ్లించడంతో వాహనాల రద్దీ పెరిగిపోయింది. అసలే ఇరుకు రోడ్ల కారణంగా భారీ వాహనాలు, కంటైనర్లు పట్టణంలోకి రావడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రకృతి వైపరీత్యంతో దారి మళ్లించిన కారణంగా వాహన రద్దీ పెరగడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాహన రద్దీని సులభతరం చేస్తున్నారు. అలాగే దారి పొడవున ఉన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పునరుద్ధరణ వెంటనే చేపట్టి భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.



# క్రీడాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య



**కాటారం ఆగస్టు 29 (జనం సాక్షి ):** కాటారం మండల కేంద్రంలోనీ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి గా భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య హాజరై మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలు చిన్న వయసులోనే ఎదో ఒక క్రీడా జాతీయ స్థాయి లేక అంతర్జాతీయ స్థాయిలో లక్ష్యం పెట్టుకోని దానికి తగ్గట్టుగా కష్టపడి లక్ష్యం చేరుకుంటే మీకు మీ తల్లితండ్రులకు రాష్టానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయి అని అన్నారు. అలాగే క్రీడాలతో ఆరోగ్యం శరీరక ధృఢత్వం మెరుగు పడుతాయి అన్నారు.అనంతరం శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి,విద్యార్థులకు డాక్టర్ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణి చేసారు, రాష్ట్ర స్థాయిలో క్రీడాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, డాక్టర్ బండిశ్రీనివాస్, డోంగిరి చంద్రయ్య, ఆత్మకూరి కుమార్ యాదవ్,మరుపాక రాజేంద్ర ప్రసాద్,పంతకాని మల్లికార్జున్, మద్ది సంపత్, నాగరాజు, కోచ్ లక్ష్మణ్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై రాజుకు ఘన సన్మానం



**భీమదేవరపల్లి:ఆగస్టు 29(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండ లంలోని ముల్కనూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం.రాజును శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ పాల్గొని ఎస్సై రాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఎస్సై ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు.ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ,శాంతి భద్రతలను కాపాడటంలో ముందడుగు వేస్తారని మేము నమ్ముతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,దార్న శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం,గుడి కందుల రాజు, కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు పాల్గొని ఎస్సై రాజుకు అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంగపేట ఆగస్ట్ 29(జనంసాక్షి** తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల ఇంచార్జ్ లు దిగొండ కాంతా రావు, నక్క బిక్షపతి, గుండాల రఘు, జనగం రవి, కర్రీ శ్యాంబాబు, బండారి చంద్రయ్యలు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన అధ్యక్షులుగా గుగ్గిళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శిగా జానపట్ల జయరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐలయ్య, నాగరాజు సంఘం వ్యవస్థాపకులు రాజు ల ఆదేశాల మేరకు మండల పాత కమిటీ రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకపోయే విధంగా ఈ కమిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారిని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. త్వరలో మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామాన నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన కాబట్టి సభ్యుల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై టివిఆర్ సూరి లను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా గాదే శ్రీనివాసచారి, భుట్టో, పూణెం రాములు, పూసల నరసింహారావు, లంజపెల్లి సారయ్య, కార్యదర్శిలుగా దూలకొండ సాంబశివరావు, గోని నాగేష్, కలాల రాంబాబు, రవికుమార్, జాడి రాంబాబు, ప్రచార కార్యదర్శిగా మూగల రాము, వంకాయల నాగేశ్వరరావు, ఏంపెల్లి సతీష్, గడ్డం ప్రశాంత్, సాంబయ్య, కోశాధికారిగా వ్యాసం హరీష్, సంస్కృతిక కన్వీనర్ గా దేవేందర్ లను ఎన్నుకున్నారు.

# ప్రజల ఆస్తులను ద్వసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**గణపురం, ఆగస్టు 29( జనం సాక్షి):**గణపురం మండల కేంద్రంలో గత 20 ఏండ్ల నుండి నిర్వహిస్తున్న వారాంతపు సంత ప్రాంతంలో "మా ఊరి సంత" పేరుతో నిర్మించిన కూరగాయల రేకుల షెడ్లు, మూత్రశాలలను గురువారం జేసీబీసాయంతకూల్చివేసే క్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడిన విషయం విధితమే.శుక్రవారంమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గణపురం మండల కేంద్రానికి చేరుకొని కూల్చివేతలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడి నిర్వహించుకునే ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, అలాగే వారాంతపు సంతలో కూరగాయలు అమ్ముకునే వారికి సౌకర్యవంతంగా ఉండేలా షెడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ఆస్తిని ఎటువంటి ముందస్తు నోటీసులు,పర్మిషన్ లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరైన పద్ధతి కాదని,ప్రజల ఆస్తిని కూల్చివేసిన వారి పై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ఐలోని రామచంద్ర రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి,గంజి జన్నయ్య , కసిరెడ్డి వెంకటరమణారెడ్డి,మామిండ్ల సాంబయ్య,రాజిరెడ్డి,మల్లారెడ్డి, గాజర్ల చింటు,కొముర య్య,శ్రీనివాస్, యాకయ్య,రఘు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 29(జనం సాక్షి):**వార్షిక తనిఖీల్లో బాగంగా నెల్లికుదురు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ తనికి చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్పీ పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పనిచేసే పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే పిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ ప్రారంభించారు. వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లను ఆదేశించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచి ంచారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , డిసిఆర్బి సీఐ సత్యనారాయణ , సీఐ టీ గణేష్ , ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగంగానే కూల్చివేత, అభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకు తగదు



**గణపురం ఆగస్టు 29 (జనం సాక్షి ):**గణపురం చెరువు కట్ట పై టూరిజం హబ్ ఏర్పాటులో భాగంగా రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుంది, కట్టకు రిటర్నింగ్ వాల్ మరియు రోడ్డు వేయడం జరుగుతుంది, తొలగించిన సంత స్థలంలో ఒక ఎకరం ప్లేస్ లో సీసీ రోడ్డు వేసి టాయిలెట్స్ వెనుకకు జరిపి కట్టి అదే ప్లేస్ లోసంత నిర్వహణ మరియు బతుకమ్మ ఆడుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కూల్చివేతకు ఐబీ అధికారుల పర్మిషన్ తీసుకొని అధికారులే దగ్గరుండి కూల్చి వేయడం జరిగింది. దానిని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోకుండా, గౌరవ ఎమ్మెల్యే గారిని బదనం చేస్తున్నారు, బిఆర్ఎస్ నాయకులకు ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా మా ఊరి సంత ఏ రోజైనా దానిలో సంత నిర్వహించార. సొంత జరిగితే రోడ్డుమీనే జరుగుతుంది 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మా ఊరి సంతలో ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను గాని ప్రజా ప్రతినిధులను గాని అడిగిన పాపాన పోలేదు వేసిన తాళం వేసినట్టే ఉండేదని కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన మీకు తెలియజేయడం జరుగుతుంది.భూపాలపల్లి శాసనసభ్యులుగా ఎన్నికై 20 నెలల కాలంలో ఘనపురం చెరువు కట్టకు సిసి రోడ్డు మరియు ఘనపేశ్వరాలయం కు సిసి రోడ్డు అదే విధంగా 100 ఫీట్ల రోడ్డు మంజూరు చేయించుకొని వచ్చి గణపురం మండలం మరియు భూపాలపల్లి ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచిన మా నాయకుడిని చూసి కళ్ళు కుట్టి ప్రజల ఆస్తిని ధ్వంసం చేస్తున్నారని బ్రష్ నాయకులు చౌకబారు మాటలు మాట్లాడుతున్నారు . అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు రానున్న స్థానికైనా ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ . మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. మండల కోఆప్షన్ సభ్యులు ఎమ్డికో చోటేమియా, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, వార్డు మెంబర్లు గంధం ఓదాకర్,మామిళ్ల మల్లేష్, ఎస్ కే జానీ, ఎస్ కే సైదులు, దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 234 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు

రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందజేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంధర్బంగా చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకు (ఫేసియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీ లలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల కి సాంసంగ్ ఆండ్రాయిడ్ మొబైల్స్ మంత్రి సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డిఆర్డీఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బతికే ఉన్నాను..
# వేతనం ఇవ్వండి!

రాజయ్య, అసలు సమస్యను తెలుసుకున్న తర్వాత హనుమకొండలోని దేవాదాయ కార్యాలయానికి పరామర్శలు చేయడం ప్రారంభించారు. కానీ అది సరిపోలేదు. హనుమకొండలోని కార్యాలయం సమస్య పరిష్కరించకపోవడంతో, ఆయన హైదరాబాద్ వరకు వెళ్లి తిరుగుతున్నారు. నేను చనిపోలేదు, బ్రతికే ఉన్నాను అని పూచీకత్తులు చూపుతూ నిరూపించుకోవడం ఒక ఆవేదనకరమైన వ్యంగ్యోక్తిగా మారింది. ఉద్యోగిగా తనకు రావాల్సిన వేతనం ఆగిపోవడంతో, వ్యక్తిగత జీవనం దెబ్బతింది.

ఈ ఘటన స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది. అన్ని రాజకీయ పార్టీలు, స్థానిక ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, ఒకే గొంతుతో ఈ నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన రాజయ్య కి వెంటనే వేతనం విడుదల చేయాలని, బాధ్యత వహించాల్సిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆపదలో అండగా కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట ఆగస్టు 29 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కర్రె సిద్ధవ్వ అనారోగ్యంతో సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చేరేగా విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన గ్రామ ఆపద్బాంధవుడు. సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్ ఆపదలో అండగా నిలిచినందుకు సిద్ధవ్వ కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని %మీూ% పల్ల రాజేశ్వర్ రెడ్డి నీలిమ ఆస్పత్రిలో వైద్యం అందించుటకు కూడా సహకరిస్తానని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అతనితో పాటు బడకోల్ శ్రీనివాసరెడ్డి. సంజీవరెడ్డి. ఇటికాల అభినయ్ తదితరులు ఉన్నారు



## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పగడ్బందీ చర్యలు

ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అనంతరం భైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్కుమార్, ఆర్ అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్కుమార్, తహసీల్దార్ ప్రవీణ్తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు ఇబ్బంది కలిగించవద్దు

**ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఆగస్టు 29 (జనం సాక్షి) :** ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పరిసరాలలోని చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టే విధంగా నిర్ణయాలు తీసుకోకూడదని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆకస్మికంగా బస్టాండ్ ప్రాంగణాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ పోశెట్టితో మాట్లాడారు. చిరు వ్యాపారులను అటు ఇటుగా తరిమి వేయవద్దని అన్నారు. అలాగే ప్రాంగణ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అలాగని ప్రయాణికులను ఇబ్బంది పెట్టే విధంగా నిర్ణయాలు ఉండకూడదని ఆయన అన్నారు. బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటి కొరత తీర్చేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రయాణికులతో మహాలక్ష్మి పథకం పై మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే బస్సుల సమయపాలన, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దయానంద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, నాయకులు మధిర సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీలో సింగరేణిపై చర్చించాలి: సీఐటీయూ



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 29 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ సమస్యలు, అభివృద్ధి అంశాలపై రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విస్తృత చర్చ జరగాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)డిమాండ్ చేసింది. కె కె 5 గని వద్ద కార్మికులను కలిసిన అనంతరం బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకట్ స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్లు మాట్లాడుతూ సింగరేణికి రావాల్సిన విద్యుత్ బకాయిల విడుదలపై, సంస్థ ఆర్థిక బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన 51 శాతం డివిడెండ్లో కొంత తగ్గించుకుని, సంస్థను ఆదుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పిట్ సెక్రటరీ సంకె వెంకటేష్, ఏరియా ఆర్గనైజర్ బాసబోయిన కుమార్, ఆదర్శ్, దొండ నవీన్, వేణుగోపాల్ సుభాష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

**ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ**

**చెన్నూర్,ఆగస్టు,29 (జనం సాక్షి ):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సుందర శాల, అంగ్రాజ్ పల్లి, ముత్తరావుపల్లి గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ పర్యటించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా నీట మునిగిన వరి, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొమ్మెర,సుందర శాల గ్రామాలలో అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల పంట నష్టం జరిగిన రైతులకు తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. అలాగే ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి డీలర్లకు పలు సూచనలను చేస్తూ రైతులకు ఎరువులు విక్రయించే సమయంలో తప్పనిసరిగా పిఓఎస్ మిషన్ ద్వారా అమ్మకాలు జరపాలని, రైతులకు రసీదులు ఎమ్మార్పీఎస్ ధరలకు ఇవ్వాలని లేనియెడల అట్టి దుకాణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే రైతులకు నానో యూరియా, డిఏపి పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బానోతు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి యామిని, ఏఈవోలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్థానిక గిరిజనులకే మద్యం షాపులను కేటాయించాలి



**మంగపేట ఆగస్ట్ 29(జనంసాక్షి) :** టెండర్లు లేకుండా మద్యం షాపుల నిర్వాహన బాధ్యతలను స్థానిక గిరిజనులకే అప్పగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి కి అందజేశారు. ఇటీవల మండలంలో మద్యం షాపుల ఏర్పాటుకు పెసా గ్రామసభలు అనుమతించడంతో ప్రభుత్వం టెండర్లకు వెల్తుందని పెసా నిభందనల మేరకు టెండర్లు పెట్టకుండా మద్యం షాపులను స్థానిక గిరిజనులకే అప్పగించాలంటూ గిరిజన సంఘాల నాయకులు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెసా చట్టం 1998-24, జీవో 66 నిభందనల మేరకు మద్యం షాపులు అదే గ్రామపంచాయతీలో పెడితే అదే గ్రామానికి చెందిన గిరిజనులకు షాపు అప్పగించాలన్నారు. టెండర్లు పెట్టడం వల్ల ఇతర ప్రాంతాలకు చెందిన గిరిజనులు టెండర్లలో పాల్గొంటే స్థానిక గిరిజనులు ఉపాది కోల్పోతారని అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఐటీడీఏ పీవో, మండలంలోని రెవిన్యూ, పోలీస్ అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తాటి విజయ్, మారబోయిన గోవర్ధన్, తోలెం నర్సింహారావులు పాల్గొన్నారు.

## నేడు రైతు ధర్నా

**చెన్నారావుపేట, ఆగస్టు 29 (జనం సాక్షి):** నేడు నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న కోరారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నేడు శనివారం రైతు ధర్నా కార్యక్రమాన్ని చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు బాకీ ఉన్న సన్నవడ్లకు బోనస్ చెల్లించాలని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని, రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతూ రైతుల సమస్యల పైన చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 నిర్వహణ సమావేశం



**ఆ దిలాబా ద్ ప్రతినిధి (జనంసాక్షి) :** పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ప్రచురణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురువారం ఓటర్లు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించడం జరిగిందని, ఆ జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయం లో అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. తేది 02.09.225 న ఓటర్లు, పోలింగ్ తుది ముసాయిదా జాబితాను ఎంపీడీవో కార్యాలయం లో ప్రచురించ బడునని తెలిపారు. మండల స్థాయి లో రేపు 30.08.225 న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్డీఓ స్రవంతి, డీపీవో రమేష్, డీఎల్పీవో ఫణీంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 29 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల నేతలతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ఇప్పటికే ప్రదర్శించామని తెలిపారు. ఈ జాబితాలపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఆ తరువాత సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ, వార్డు వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా రాజకీయ పక్షాలు సహకరించాలని, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలున్నా గడువులోగా సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాలో సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు మజార్, బీఆర్ఎస్ నేత కోరిపెల్లి రాంకిషన్ రెడ్డి, రమేష్, టీడీపీ రమేష్, వైఎస్ఆర్‌సీపీ నరేష్, ఆమ్ ఆద్మీ పార్టీ హైదర్ పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల సలహాల స్వీకరణ

- **ఎంపీడీవో ఫణి చంద్ర**

**శాయంపేట ,ఆగస్టు 29 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ముసాయిదా ఓటర్ల జాబితా మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఆగస్టు 28న గ్రామ కార్య దర్శులు నోటీసు బోర్డులలో అతికించడం జరిగినదని ఎంపీడీవో పణి చంద్ర తెలిపారు. ఓటర్ల జాబితాల గురించి ,పోలింగ్ కేంద్రాల ప్రచురణ గురించి, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆగస్టు 30న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఓటర్ల జాబితాలో క్లెయిమ్స్ ,అభ్యంతరాలు, సలహాలు స్వీకరణ జరుగునుకాబట్టి మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఈ సమావేశానికి హాజరు కాగలరని ఎంపీడీవో పణి చంద్ర తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా భాస్కర్



**చెన్నారావుపేట, ఆగస్టు 29(జనం సాక్షి):** ఎస్టి సెల్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా మం డలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన భూక్య భాస్కర్ ను నియమించారు.ఈ సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఇస్మాయిల్ సేవలు అభినందనీయం

- **పదవి విరమణ పొందిన ఎమ్మార్వో సబార్డినేటర్ ఎండి ఇస్మాయిల్**
- **ఉద్యోగరీత్యా పదవీ విరమణ తప్పనిసరి**
- **వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు**



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్29(జనం సాక్షి):** వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయ అటెండర్ ఇస్మాయిల్ సేవలు అభినందనీయమని తాసిల్దార్ గిరిబాబు కొనియాడారు.ఇస్మాయిల్ పదవి విరమణ వేడుకలను శుక్రవారం వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ గిరిబాబు హాజరు కాగా,వెంకటాపూర్ మండల ప్రజలతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ఇస్మాయిల్ సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగరీత్యా పదవి విరమణ తప్పనిసరి ఉంటుందని పేర్కొన్నారు.కార్యాలయంలో ఎలాంటి పని ఉన్న ఇస్మాయిల్ ముందుండి చేసేవాడని ఆయన సేవలను ఈ సందర్భంగా తాసిల్దార్ గుర్తు చేశారు.పదవి విరమణ అనంతరం ఇస్మాయిల్ తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తాసిల్దార్ గిరిబాబు వెల్లడించారు. అనంతరం ఇస్మాయిల్ ను తాసిల్దార్ తో పాటు కార్యవర్గ సిబ్బంది మరియు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు అన్ని శాఖల ఉద్యోగస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో ములుగు తాసిల్దార్ విజయభాస్కర్,మల్లంపల్లి డిప్యూటీ తాసిల్దార్ మమత తో పాటు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదాముల తనిఖీ



**పాలకుర్తి, ఆగస్టు 29(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలకు సంబందించిన గోదాములను శుక్రవారం మండల వ్యవసాయాధికారి శరత్చంద్ర సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరత ఏర్పడడంతో ప్రైవేట్ ఎరువుల దుకాణాల గోదాముల్లో యూరియా బస్తాలను నిల్వలు ఉన్నాయా అని తనిఖీ చేశామని తెలిపారు. ప్రైవేటు పర్టిలైజర్ దుకాలణాల అన్ని గోదాములను తనిఖీ చేయగా ఒక్క యూరియా బస్తా కూడా దొరకలేదని తెలిపారు. గోదాముల్లో ఎలాంటి నిల్వలు లేవని అన్నారు. మూడు రోజుల్లో యూరియా పాలకుర్తికి రావచ్చన్నారు. ఆయన వెంట ఏఈవోలు వెంకటేశ్, రాధిక తదితరులు ఉన్నారు.

## పింఛన్ల పంపిణీకి మొబైల్ ఫోన్లు అందించిన కలెక్టర్ సంధ్యారాణి

**పర్వతగిరి ఆగస్టు 29 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలంలో కల్లేడ గ్రామానికి ఆసరా పింఛన్ల పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు మొబైల్ ఐరిష్ ద్వారా పింఛన్లను పంపిణీ చేసే క్రమంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతులమీదుగా కల్లెడ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ బాల్య రాజుకు మొబైల్ ని అందించారు. రెండు కళ్ళు లేని లబ్ధిదారులు బయోమెట్రిక్ ద్వారా పింఛన్ పొందేందుకు బయోమెట్రిక్ మిషిన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారం పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో పరిశీలన



**కాటారం, ఆగస్టు 29 (జనంసాక్షి) :** కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ తనిఖీ చేశారు. వైద్యులు వైద్య సిబ్బందిఅప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ల్యాబ్, ఫార్మసీని పరిశీలించారు. పేషంట్లను ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యసేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, స్టాఫ్ నర్స్ టెక్నీషియన్ పుష్పసాగర్, ఫార్మసిస్ట్ రసియా పాల్గొన్నారు.

## మైనార్టీ స్కూల్ లో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్




**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 28(జనం సాక్షి):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి అధ్వర్యంలో హాకీ విజార్డ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి( ఆగస్టు 29) జాతీయ క్రీడా దినోత్సవం ను మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఇటి నసీరుద్దీన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ జట్టుకు 1928 నుండి 1936 వరకు ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు అందించారని, భారత హాకీ క్రీడలో 400 గోల్స్ సాధించి చిన గొప్ప లెజెండ్ అని,మేజర్ ధ్యాన్ చంద్ 1936 బెర్లిన్ ఒలింపిక్స్ లో భారత్ జర్మనీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 8 -0 గోల్స్ తేడా తో జర్మనీ నీ ఓడించారు,ఆ ఓటమిని జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ జీర్ణించుకోలేక, మేజర్ ధ్యాన్ చంద్ ను తమ జర్మనీ ఆర్మీలో చేరమని ఆహ్వానిస్తే దానిని సున్నితంగా తిరస్కరించిన గొప్ప దేశభక్తి గల క్రీడాకారుడ ని కొనియాడారు,భారత ప్రభుత్వం ఆయనను పద్మ భూషణ్ అవార్డ్ తో గౌరవించిందని అన్నారు. ఈయన గౌరవార్థం భారత క్రీడారంగం లో ఇచ్చే అత్యున్నత పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ అవార్డ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ మహబూబాబాద్ కోచ్ లు కుమారస్వామి,రాంబాబు, సమనుల్లా, వీరన్న,స్కూల్ కోఆర్డినేటర్ నరేష్,వార్డెన్ ఇస్మాయిల్,స్టాఫ్,స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ప్రమాదకర పరిస్థితుల్లో బాసర గోదావరి ఉధృతి

**బాసర, ఆగస్టు29( జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా బాసర మండలంతో పాటు అన్నిచోట్ల గత రెండు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు బాసర గోదావరి ప్రమాదకర పరిస్థితులతో ఉధృతంగా ప్రవహిస్తుంది.అన్ని ఘాట్లు మునిగి బ్యాక్ వాటర్ లోతట్టు ప్రాంతానికి చేరడంతో బాసర చరిత్రలో మొదటి సారి1983లో వచ్చిన భారీ నుంచి అతి భారీ వర్షాల, వరదల కారణంగా గోదావరి ఘాట్లు మునిగినట్లు చరిత్ర కారుకు చెబుతుండగా అదే పరిస్థితి మళ్ళీ కనిపిస్తుందని అంటున్నారు. గోదావరి ఇప్పటికే బ్యాక్ వాటర్ కారణంగా బాసరతో పాటు కాలనీలు మునిగిపోయాయి.గత అర్ధ రాత్రి లోతట్టు ప్రాంతమైన హరిహర కాటేజ్ లో వరదలో చిక్కుకున్న పది మందిని సంబంధిత అధికారులు గ్రామస్తులు బయటకు తీసుకువచ్చారు. ప్రస్తుతం గోదావరి వరద ప్రవాహం ప్రధాన ఘాట్ మునగటానికి ఒక మెట్టు మాత్రమే మిగిలి ఉంది.



## ఎస్ఆర్పి3, 3ఏ గనిని సందర్శించిన ఏఐటియుసి నాయకులు



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియాలోని ఎస్ఆర్పి3,3ఏ గనిని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా తమ యూనియన్ నాయకులతో కలిసి సందర్శించి మైనింగ్ స్టాఫ్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాజీ సైదా మాట్లాడుతూ మైనింగ్ స్టాఫ్ సిబ్బంది మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఆర్ఎల్సి దగ్గర అగ్రిమెంట్ జరిగిందని త్వరలో సర్క్యులర్ రాబోతుందని,2016,2017 బ్యాచ్లకు సంబంధించిన వారికి ఓర్మెన్ల గా ప్రమోషన్ వచ్చేలాగా,ఎన్ఓసి ఇప్పించడానికి కృషి చేస్తామని,అండర్ మేనేజర్ల పరీక్ష రాసేందుకు యాజమాన్యంతో మాట్లాడి అర్హత గురించి మాట్లాడుతామని,2013,2016 బ్యాచ్లకు సంబంధించిన సమస్యలపై గతంలో గుర్తింపు సంఘంలో లేనప్పుడే యాజమాన్యంతో కొట్లాడి సమస్యలు పరిష్కరించిన ఘనత ఏఐటీయూసీదని,ప్రస్తుతం గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సిబ్బంది సమస్యల పైన స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామని,ఇతర యూనియన్ నాయకుల మాటలు నమ్మి మోసపోకండని,కేవలం మైనింగ్ స్టాఫ్ సిబ్బంది లో 2013,2016,2017 బ్యాచ్లు అని డిప్లమా,నాన్ డిప్లమా సిబ్బంది అని మిమ్మల్ని విడగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని,అందరూ ఐక్యంగా ఉండి మీ యొక్క సమస్యలు గుర్తింపు సంఘం దృష్టికి తీసుకొనివస్తే తప్పకుండా సమస్యలు పరిష్కరించేందుకు ఏఐటీయూసీ ఎప్పుడూ మీ ముందుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అడ్డు శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఏరియా సెక్రటరీ బాలకృష్ణ,ట్రేడ్స్ మెన్ ఇంచార్జి సురేష్,పిట్ సెక్రటరీ మురళి చౌదరీ,వైస్ ప్రెసిడెంట్ తౌటం మల్లేష్, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది కిరణ్,సాయి బాబా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.